శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, నవంబరు 27,ప్ర భాతవార్త: మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 7287క్యూ సెక్కుల వంతునవరద ప్రవాహం నమో దైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.744టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎ ఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి400, పెన్నా డెల్టాకు 10150, కండలేరు వరద కాలువకు 200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం99.863మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

కృష్ణపట్నం విద్యార్థిని సత్కరించిన అదాని ఫౌండేషన్

ముత్తుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త 2025 నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సంద ర్భంగా అమరావతిలోని శాసన సభ ప్రాంగణంలోని మాక్ డ్రిల్ అసెంబ్లీ వద్ద సర్వేపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన తొమ్మిదవ తరగతి కారిపాక పూజితను కృష్ణపట్నం ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) అదానీ ఫౌండేషన్ ఉతాన్ ఎడ్యుకేటర్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బుధవారం సత్కరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ఏకైక విద్యార్థి కె. పూజిత. వెనుకబడిన తరగతి (బిసి) సంక్షేమ మంత్రిగా మాక్ అసెంబ్లీలో ఆ విద్యార్థి ప్రసంగించారు. మాక్ అసెంబ్లీ సెషన్లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 175 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇక్కడ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, హెచ్ఆర్డి, ఐటి మంత్రి నారా లోకేష్, ఇతరులు విద్యార్థులు ఎంఎల్ఎలు, మంత్రులు, స్పీకర్ పాత్రలను పోషించారు. ప్రధానోపాధ్యాయురాలు పి. సరళ, అదానీ ఫౌండేషన్ ఉతాన్ ఎడ్యుకేటర్స్ ఆమెను ప్రసంగాన్ని సిద్ధం చేసి, సర్వేపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడానికి వీలుగా వేదిక భయాన్ని తొలగించారు. విద్యార్థులను అభినందిస్తూ, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ రాజ్యాంగం పట్ల గౌరవాన్ని పెంపొందించడానికి విద్యార్థులకు సహాయం చేస్తారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, పౌర నైపుణ్యాలను పెంపొందిస్తుందని సిఇఒ చెప్పారు.

చంద్రన్న పార్కుల బాటతో అభివృద్ధి వేగవంతం

నెల్లూరు రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల విలువ చేసే 29 పార్కు స్థలాలను భూకబ్జా దారుల చెంతకు పోకుండా ప్రజా ఆస్తులుగా కాపాడటం తన రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తిని ఇచ్చిన ఘట్టమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో తెలిపారు. అనేక ఒత్తిడులు, ప్రలోభాలు, అడ్డంకులు ఎదురైనా ప్రజల కొరకు ఈ పార్కులను రక్షించడం తన ధర్మమని ఆయన పేర్కొన్నారు. చంద్రన్న పార్కుల బాట పేరుతో మొదటి దశలో 7 కోట్ల రూపాయల వ్యయంతో అన్ని 29 పార్కులకు ప్రహరిగోడల నిర్మాణం పూర్తి చేశామని, 2 వేల మొక్కలను నాటామని చెప్పారు. మరో నెల రోజుల్లో రెండో దశలో లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు మూడో దశలో వాకింగ్ ట్రాక్‌లు, బల్లలు వంటి కనీస వసతులతో పార్కులను ప్రజలకు అంకితం చేసే కార్యక్రమాన్ని చేపడతామని ప్రకటించారు. ఈ పార్కుల నిర్వహణలో స్థానిక ప్రజలకు భాగస్వామ్యం కల్పించేందుకు పార్టీలకు అతీతంగా పార్కు అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో అధికారుల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఆస్తులను కూడా కబ్జాదారుల నుంచి రక్షిస్తానని అన్నారు. ప్రత్యేకంగా నగర కమీషనర్ నందన్ ఓబులేష్ సహా సహకరించిన ప్రతి అధికారి, ఉద్యోగికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ 29 పార్కులకు దేశం, సమాజం కోసం సేవ చేసిన మహనీయుల పేర్లు పెట్టాలని నిర్ణయించామని, ప్రజలు సూచించే పేర్లను కూడా పరిశీలించి పార్కులకు నామకరణం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి సాబీర్ ఖాన్, 33వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు మండలం రావూరులో ప్రజాదర్బార్

బీపీసీఎల్ పరిశ్రమకు సహకరించండి : ఎమ్మెల్యే

కందుకూరు నవంబరు 27, ప్రభాతవార్త, గుడ్లూరు మండలం రావూరు సచివాలయంలో గురువారం ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ ఐఏఎస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో ఏర్పాటు కానున్న బీపీసీఎల్ పరిశ్రమకు సహకరించాలని రైతులుకు విజ్ఞప్తిచేశారు.భూములు ఇచ్చిన రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లదని భరోసా ఇచ్చారు. ఇందులో బాగంగా నష్టపరిహారం ఎకరాకు రూ.20లక్షలు చెల్లించనున్నట్లు ఆయన వివరించారు. చిన్నచిన్న భూవివాదాలు పరిష్కరించుకుందామన్నారు, పెద్ద పెద్ద పరిశ్రమలు ఏర్పాటు కావడం వల్ల వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు, అలాంటి సందర్భాల్లో రైతులు కూడా పెద్దమనసుతో ఆలోచించి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తిచేశారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటామిని మరోసారి స్పష్టం చేశారు.గతంలో పూర్వీకులు కేవలం అగ్రిమెంట్లు మీద భూములు కొనుగోలు చేశారని, అలాంటి భూములకు నష్టపరిహారం అందించే విషయంలో సమస్యలు వస్తున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. అయితే ప్రస్తుతం ఆ భూమిలో ఎవరు ఉన్నారన్న దానిపై అధికారులు సర్వే చేసి, రైతులకు నష్టపరిహారం త్వరగా అందించాలని ఎమ్మెల్యే అధికారులుకు సూచించారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే అర్జీల రూపంలో తెలియజేస్తే, ఆ సమస్యలు పరిష్కారం చేయడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సిసి రాజశేఖర్, గుడ్లూరు మండల తహసిల్దార్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

రాపూరును నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలి

రాపూరు,నవంబరు27ప్రభాతవార్తరాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కోనసాగించాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ పేరుతో రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాలోని గూడూరు డివిజన్‌లో కలపడం అన్యాయమన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం పార్లమెంటు పరిధిలోని జిల్లాలను పరిపాలనా సౌలభ్యం కోసమని తిరుపతి జిల్లాలో కలుపుతున్నట్లు ప్రకటించడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయం కారణంగా నెల్లూరుతో అనుభందం వున్న ఈ మూడు మండలాల ప్రజలు జిల్లా మారితే ఇబ్బందులు తప్పవని నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నిరసనకు అప్పటి వెంకటగిరి ఎమ్మెల్యే నేటి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మద్దతు తెలిపి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చి రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలోనే కోనసాగిస్తూ నిర్ణయిం తీసుకోంది. తాజాగా కూటమి ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం అంటూ తిరిగి ఈ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలపాలని నిర్ణయం తీసుకోవడంతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళనకు గురైతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునర్ ఆలోచించి ఈ మూడు మండలాలను తిరుపతి జిల్లాలోనే కోనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇస్కపల్లి హైస్కూల్ అభివృద్ధి మా బాధ్యత,

ప్రభుత్వ పాఠశాలలకు రోల్ మోడల్ గా ఇస్కపల్లి హైస్కూల్ ను తీర్చిదిద్దుతాం

అల్లూరు,నవంబర్ 27,ప్రభాతవార్త: ప్రయాణ దూ రంతో ఏ ఒక్కరూ పాఠశాల విద్యకు దూరం కాకూ డదనే ఉద్దేశంతో నేడు 422 సైకిళ్లను విద్యార్థినీ వి ద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నాము .ఇస్కపల్లి హైస్కూల్ లో తమ తల్లిదండ్రుల పేరిట మిత్రులు దివ్వెల హరిశ్రీనివాస్ నిర్మించ తలపెట్టిన ఆధునిక వంటగది, భోజనశాలల నిర్మాణాలకు నేడు శంకు స్థాపన చేశాం.విద్యాశాఖను నారా లోకేష్ ఛాలెంజ్ గా స్వీకరించారు.పేద,బడుగు,బలహీన, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారు .ప్రభుత్వ, ప్రజా సమన్వయంతో గతంలో ప్రగతి సాధించిన "జన్మభూమి" విధానంకు నారా లోకేష్ మళ్ళీ శ్రీకారం చుట్టడం హర్షణీయం.ప్రైవేటు స్కూ ల్స్ పై మోజు వీడి, అన్ని సౌకర్యాలను ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో ధైర్యంగా పిల్లల్ని చేర్చండి...ఇస్కపల్లి హైస్కూల్ విద్యార్థులకు ఉ ద్యోగాలు వచ్చేవరకు నేను, బీద మస్తాన్‌రావు అం దగాఉంటాం.. గ్రామస్థులకు ఉపాధికేంద్రాలు ఏర్పా టు చేస్తాం. JRR ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇస్కపల్లి గ్రామ హైస్కూల్‌నందు విద్యార్థినీ విద్యార్థులకు ఉచితసైకిళ్ల పంపిణీ కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, HPR అధినేత హరి శ్రీనివాస్ ,పెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్,డా.లోకనాధం, దేవ రాల సుబ్రమణ్యం , స్థానిక సర్పంచ్ ,ఎంపీపీ, హై స్కూల్ సిబ్బందిలతో కలిసి పాల్గొన్న శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర.**ఈ సందర్భంగా బీద మా ట్లాడుతూ** ప్రభుత్వ విద్యాలయాలు అంటే సామా జిక స్పృహ, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య ను పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గా లకు ఉచితంగా అందించే దేవాలయాలు. పాఠశా లలను ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసినా, ఉత్తమ ఉ పాధ్యాయులుఅందించినా....తల్లిదండ్రులు, గ్రామ స్థులు చొరవతీసుకుని ప్రోత్సహించకపోతే మం చిఫలితాలు సాధించడం అసాధ్యమే.ఇస్కపల్లి గ్రామ విద్యార్థులకు ఉత్తమ విద్య, సౌకర్యాలు అందించి చేతులు దులుపుకోము,వారికి ఉద్యోగాలు వచ్చేంత వరకు నేను, బీద మస్తాన్ రావు బాధ్యత తీసుకుం టాం.ప్రభుత్వం ఎన్నితరగతి గదులు,ల్యాబ్‌లు నిర్మించినా,ఉత్తమ టీచర్లను నియమించినా.గుడి సెల్లో నడిచే ప్రైవేటు విద్యపైనే తల్లిదండ్రులు మో జు చూపుతున్నారు, మంచి చదువు అక్కడే దొరుకు తుందని భ్రమపడుతున్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బిడ్డలపై ప్రేమతో అప్పులు చేసి మరీ చదివిస్తున్నారు నేటి తల్లిదండ్రులు. ప్రైవేటు పాఠ శాలల కన్నా మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందనే విషయం మరచి పోతున్నారు.1995 సం.లో ఇస్కపల్లి పాఠశాలలో తలెత్తిన టీచర్ల కొరతపై గ్రామస్తులతో చర్చించి, పా ఠశాల అవసరంకు మించి అదనంగా ఇద్దరు టీచ ర్లను తీసుకువచ్చాం. విద్యార్థులయితే పెరిగారు కానీ ఆశించినఫలితాలు రాలేదు.ఇస్కపల్లిహైస్కూల్ అభి వృద్ధి కోసం కలెక్టర్‌నుకలిశా, నారాయణ విద్యా సం స్థలటీమ్‌ను తెచ్చి ఉపాధ్యాయులతో చర్చించా.... ఇక్కడ పాఠశాలను అభివృద్ధి చేయాలని, మార్పు తీసుకురావాలని 1.5 ఏళ్లుగా తీవ్ర ప్రయ త్నాలు చేస్తున్నా.నారాయణ, శ్రీచైతన్య,విశ్వసాయి వంటి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తమ ఉపా ధ్యా యులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నా తల్లి దండ్రుల మోజు మాత్రం వాటిపైనే ఉంది. ఏం మార్పులు తీసుకువస్తే ఫలితాలు మెరుగ్గా వస్తాయో చర్చిస్తు న్నాం.విద్యాశాఖను నారా లోకేష్‌ఛాలెంజ్‌గా స్వీ కరించారు.విద్యాశాఖను సంతృప్తి పరచ లేమని, వేరే శాఖను తీసుకోవాలని నారా లోకేష్‌కి పెద్దలు సూచించినా రాజీ పడలేదు.విద్యతోనే భవిష్యత్తును మార్చగలమని.... పేద, బడుగు, బలహీన వర్గాల కు చెందిన విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే చిత్త శుద్ధితో రాష్ట్ర మంత్రి నారాలోకేష్ శ్రమిస్తున్నా రు .మారుతున్నసమాజం, పిల్లల ఆలోచనలకు అనుగు ణంగా తల్లిదండ్రులలో మార్పురావాలి. పేరెంట్స్ మీటింగ్ లకు హాజరుకావాలి. పిల్లలపై, వారి చదు వులపై ప్రత్యేక శ్రద్ధవహించాలి.ప్రభుత్వ పాఠశాల ల్లో, కళాశాలల్లో, అంగన్‌వాడీల్లో విద్యార్థులకు మం చి విద్యను అందించాలనే లక్ష్యంతో మంత్రి లోకేష్ ఉన్నారు.ఇస్కపల్లి హైస్కూల్ భవన నిర్మాణాలలో మార్పుల కోసం జన్మభూమి కాన్సెప్ట్ తో ప్రభుత్వం ముందు కొచ్చింది. 50 శాతం భాగస్వామ్యం అనగా 4 కోట్ల అభివృద్ధి పనుల్లో 2 కోట్లు ప్రభు త్వం,2 కోట్లు ప్రజా భాగస్వామ్యం ఉండ నుంది .1997,2004 వ్యవధిలో అనేక జన్మభూమి కా ర్యక్రమాలు విజయవంతంచేశాం. అనేక స్కూల్ బిల్డింగ్ లు, అంగన్వాడీలు నిర్మించాం.50 శాతం ప్రజల భాగస్వా మ్యం, 50 శాతం ప్రభుత్వ నిధుల తో అభివృద్ధి చేసుకునేలా జన్మభూమి పథకంను తిరిగి ఆచరణ లోకి తెస్తున్నారు నారా లోకేష్ .ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల లోపే గ్రామాల్లోని సమ స్యలన్నీ తీర్చాలనే కృత నిశ్చయంతో ఉన్నారు నారా లోకేష్ . జన్మ భూమి విధానంతో ఒకటిన్నర సంవ త్సర కాలంలో ఇస్కపల్లి గ్రామానికి అనేక వసతులు సమకూ రాయి.ప్రజా ప్రతినిధుల సహకారం లేకుం డానే గ్రా మాల్లో వసతులు సమకూరుస్తున్నాము. మరోవైపు రాజ్యసభ సభ్యులు, సోదరులు బీద మ స్తాన్ రావు, మిత్రులు సహాయ సహకారాలు అంది స్తున్నా రు.సొసైటీలు, హరిజనవాడలకు కమిటీ హాల్స్, ఇసుకపల్లి పాలెం, అరుంధతివాడలకు కమ్యునిటీ హాళ్లు కావాలని కోరారు. ఎవరి అవసరం లేకుండా మంజూరు చేయించుకువస్తాం. దేవాల యాల అనుమతులు ఇప్పటికే మంజూరు చేశాం. మా సంకల్పానికి మీ గ్రామస్తుల తోడు ఉండాలి. ప్రజల తోడు లేనిదే ఏ ఫలితాలు రావు. కేవలం ఉపాధ్యా యులతోనే కాదు, తల్లిదండ్రుల తోడ్పాటు ఉండా లి.గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం. గ్రామంలోని ప్రతి ఒక్క బిడ్డ చదువుకోవాలి. ఇక్కడి నుంచే మంచి విద్యార్థులను తయారు చేయా లి. గ్రా మ పెద్దలు అందరూ బాధ్యత తీసుకోవాలి .బిల్డిం గులు కట్టినా, ల్యాబ్ నిర్మించినా, సైకిళ్ళు ఇచ్చినా బీఎమ్మార్ ఛారిటబుల్ ట్రస్టు మూడున్నర ఎకరాలు కొని ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేసినా..... ఫలి తాలు మాత్రం మీరు సహకరించకపోతే రావు.ఇస్క పల్లి లో దుర్మార్గులు ఉంటారనే ప్రచారం గతంలో ఉండేది. అనేక సంవత్సరాలు కష్టపడిన తరువాత మార్పులు చేసుకున్నాం. ఉత్తమవిద్యకు కేంద్ర బిందువు ఇస్క పల్లి అని చెప్పుకునేలా పాఠశాలను తీర్చిదిద్దుకో వాలి.విద్యార్థులు తప్పు చేస్తే ఉపా ధ్యాయులు దండించడం సహజం. తమ కుమా రుడిని దండించారని ఉపాధ్యాయులతో విద్యార్థి తల్లిదండ్రులు ఘర్షణకు దిగడం మంచి పద్ధతి కాదు . దయ చేసి వారిని ఇబ్బంది పెట్టకండి.నేటి పరిస్థి తుల్లో మన జడ్పీ హైస్కూల్స్, రామకృష్ణ విద్యా సంస్థలు నూరు సంవత్సరాల పండుగ కు దగ్గరవ డం శుభ పరిణామం. 2028 ఏప్రిల్ లో నిర్వ హించే ఈ పండుగ ముందే మన ప్రాంతంలోని విద్యాసంస్థలను అభివృద్ధి చేసుకోవాలి. అభివృద్ధి పనులను తొలుత ఇస్కపల్లిలో మొదలుపెట్టాం.ఆ తర్వాత చంద్రా యుని పాలెంలోని హైస్కూల్ ను కూడా దశల వారీగా అభివృద్ధి చేసుకుందాం .ప్రభు త్వంతో పాటు గా బీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున స్కిల్ డెవెల ప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబో తున్నాం. గ్రామగ్రామానికి వచ్చి మీఅందరితో మా ట్లాడి మీ అభిప్రాయాలను తీసుకుని నిర్ణయం తీసు కుంటాం.కుట్టు సెంటర్లుపెట్టాలా? లేక ఇతర శిక్షణా కేంద్రాలను ఏర్పాట్లు చేయాలా అన్నది మీతో చర్చిం చి....మీ అందరితో మాట్లాడాకే ఈ

షార్ట్ సర్క్యూట్‌తో ఆలయంలో చెలరేగిన మంటలు

- రూ. 3 లక్షలు విలువ చేసే పట్టుచీరలు, ఆలయ సామాగ్రి దగ్ధం

కోవూరు, నవంబరు 27 ప్రభాతవార్త : మండలం పాటూరు పంచాయతీ లోని తూర్పు పల్లిపాలెంలో ఉన్న మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవ స్థానంలో బుధవారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా మం టలు చెలరేగి అమ్మవారికి భక్తులు సమర్పించిన పట్టుచీరలు, ఇతర వస్తు వులు, ఇన్వర్టర్లు పూర్తిగా కాలి పోయాయి.సమాచారం తెలుసు కు న్న ఆ ప్రాంత ప్రజలు మంటలు ఆర్పివేసేం దుకుచర్యలు చేపట్టారు. స్థానికులు మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూ ట్ కారణంగా ఆలయంలో మంటలు చెలరేగిచీరలు, ఇతర సా మాగ్రి కాలిపోయాయని, వీటి విలువ సు మారు 3లక్షలు వరకు ఉంటుందనిపేర్కొన్నారు. ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి ఆలయ అభివృద్ధికి తమవంతుగా సహకారం అందించాలన్నారు.

కపాడి పాలెం లో కార్డన్ సర్చ్ ఆపరేషన్

నెల్లూరు క్రైమ్, నవంబర్ 27, ప్రభాత వార్త: సామాన్య ప్రజలలో ధైర్యం నింపు తూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెం చటానికి, జిల్లాలో అసాంఘీక కార్యకలా పాల అడ్డుకట్టే లక్ష్యంగా సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కపాడిపాలెంలో గురు వారం ఉదయం పోలీస్ అధి కా రులు, సిబ్బంది కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు,టౌన్ ఇంచార్జి డి ఎస్పీ గిరిధర్ ఆధ్వర్యంలో సంతపేట, చిన్నబజారు ,నవాబు పేట, దర్గా మిట్ట, బాలాజి నగర్ సీఐల ఆద్వర్యంలో టౌన్ సబ్ డివిజన్‌లోని ఎస్సైలు, సిబ్బం ది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 50 మందితో ఆపరేషన్ నిర్వ హించారు. సరైన పత్రాలు లేని 19 బైకులు, ఒకఆటో, 2కార్లు స్వాధీనం చేసుకున్నారు. అనుమాని తు లను తనిఖీ చేసి వారి వేలిముద్రల సేకరించారు నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కపాడి పాలెంలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా శోధించారు. చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అను మానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు కానీ డయల్ 112/100కు కానీ తెలియజేయాలని కోరారు.





జాదూగర్ పితారే కిట్ బాక్స్‌లను పంపిణీ చేసిన ఎంఈఓ

ఉదయగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు జాదూగర్‌కి గురువారం ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు జాదూగర్ పితారే కిట్ బాక్స్‌ను పంపిణీ చేశారు. తారే కిట్ బాక్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మండలం మొత్తం మీద 9 పాఠశాలలకు జాదూగర్ ఇట్ బాక్సులు వచ్చి ఉన్నాయని, ఈ బాక్స్‌లను 9 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కిట్లను ప్రధానోపాధ్యాయులు పాఠశాల స్టాక్ రిజిస్టర్ నందు నమోదు చేసుకుని విద్యార్థులకు ఇస్తూ సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారుఉదయగిరి దళితవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే షబ్బీర్, దుర్గంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు

- రూ.37.5 లక్షల నకిలీ కరెన్సీతో పాటు 22.4 కిలోల గంజాయి స్వాధీనం

నెల్లూరు క్రైమ్, నవంబర్ 27, ప్రభాతవార్త: నెల్లూరు రూరల్ పోలీసుల దాడుల్లో నకిలీ కరెన్సీ నోట్లను చలామణి చేస్తున్న ఓ ముఠా గుట్టురట్టయింది. వారి వద్ద నుండి నకిలీ కరెన్సీతో పాటు భారీ మొత్తంలో గంజాయి లభించడం విశేషం. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను గురువారం నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ డిఎస్పి జి. శ్రీనివాసరావు, సీఐ జి వేణులు వెల్లడించారు. వారు తెలిపిన సమాచారం మేరకు నెల్లూరు చుట్టుపక్కల ప్రాంతాలలో కొందరు నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్నారంటూ వచ్చిన సమాచారం మేరకు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో డి.ఎస్.పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ వేణు తన సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం రూరల్ పరిధిలోని జాతీయ రహదారి సమీపంలో యుపి 16 ఏవై 8088 కారులో నుండి దిగి అల్లూరు మండలం ఇసుకపల్లి కుర్రు లబ్బి పాలెంకు చెందిన షేక్ హసన్ అలియాస్ కార్తీక్ రెడ్డి పోలీసులు చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. అతని వెంబడించి పట్టుకున్న పోలీసులు నిందితుడిగా గుర్తించేలోగా కారు చెన్నై వరకుకారు చెన్నై వైపు వేగంగా వెళ్లిపోయింది. అనంతరం విచారణలో అతను ముత్తుకూరు బీసీ కాలనీకి షేక్ రియాజ్, ముస్తఫా, పెడతా పోలూరుకు చెందిన బెల్లంకొండ అనిల్‌లతో కలిసి నకిలీ నోట్లను సేకరించి, ధనలక్ష్మిపురంలోని ఇంటిలో ఉంటూ చలామణి చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని వెంటబెట్టుకుని అతను బాడుగకు ఉంటున్న ఇంటి వద్దకు వెళ్ళగా ఇంట్లో మిగతా ముగ్గురు నిందితులు దొరికారు. మార్చేందుకు ఉంచిన రూ.37.5 లక్షల నకిలీ కరెన్సీతో పాటు 22.4 కిలోల గంజాయిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సాకు చెందిన దేవా అనే వ్యక్తి ద్వారా 25 పిల్లల గంజేయిని తెప్పించి అందులో కొంత అమ్మినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. పోలీసులను చూసి భయపడి పారిపోతూ తన కారును తన అనుచరుడి ద్వారా చెన్నైకు పంపినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ జి.వేణుని ఇతర సిబ్బందిని ఎస్పీ అజిత వేజెండ్ల ప్రత్యేకంగా అభినందించారు.

అంకభూపాలపురం సచివాలయ తనిఖీ

పలేటివారిపాలెం నవంబరు 27, ప్రభాతవార్త మండలంలోని అంక భూపాలపురం సచివాల యంను స్థానిక ఎంపీడీవో వైశంకరరావు ఆక స్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన సిబ్బందికి విధినిర్వ హణలో చేపట్టాల్సిన పలు సూచ నలు సలహాలు చేశారు.సిబ్బంది అందరూ నిర్దేశిత సమయంలో వి ధులకు హాజరై ఉన్నారు. సచి వాల యం పరిధిలో అన్ని రకాల సర్వేలు చాలా పెండింగ్ ఉన్నందున వెం టనే కంప్లీట్ చేయాలని ఆదేశిం చారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందిని హెచ్చరించారు.

చేజర్లలలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

చేజర్ల నవంబర్ 27 ప్రభాతవార్త : మండల కేంద్రమైన చేజర్లలలో చెన్నకేశవస్వామి ఆలయంలో చేజర్ల మడపల్లి గ్రామాలకు చెందిన అయ్యప్పస్వాములకు గురువారం గడ్డం మాలకొండారెడ్డి కుటుంబ సభ్యులకు అన్న ప్రసాదలను ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములు కొండకు బయలు దేరుతున్న సందర్భంగా వడిపూజ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అకార్యక్రమంలో పాల్గోన్న అయ్యప్ప స్వాములకు వారి కుటుంబసభ్యులకు అయ్యప్ప భక్తులకు గురువారం ఉదయం అయ్యప స్వాములతో పాటుగా ఇరుముడి కార్యక్రమానికి విచ్చేసిన వారి కుటుంబసభ్యులకు బందువులకు గ్రామంలోని అయ్యప్ప భక్తులందరికి అల్పాహారం, మద్యహ్నాం అన్న ప్రసాదాలను అందజేశారు. గడ్డం దిలీప్‌కుమార్‌రెడ్డి, ఏలూరు శివ, వంగవరుగు సురేష్‌రెడ్డి, శ్రీత్రి కోటేశ్వర విద్యాలయం యాజమాన్యం, కె లక్ష్మీ నరసారెడ్డిలు వీటిని ఏర్పాటు చేశారు. ఈ అవకాశం కల్పించిన అయ్యప్ప స్వాములకు దాతలందరి తరపున గడ్డం దిలీప్‌కుమార్‌రెడ్డిప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యా .... మీరే ఆదుకోవాలి అంటు కాకాణి వద్ద రైతుల ఆవేదన

మనుబోలు నవంబర్ 27 ప్రభాతవార్త : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం మనుబోలు మండలంలోని మదమనూరు చెర్లోపల్లి గ్రామాలలో పర్యటించారు. ఈ గ్రామాల రైతులు యూరియా అందక అష్ట కష్టాలు పడుతున్నామని, మన ప్రభుత్వంలో రైతులకు యూరియా ట్రాన్స్‌పార్మర్ల కొరత లేదని సమస్య ఉన్న వెంటనే స్పందించే వారని ఇప్పుడు స్పందించే నాధుడే లేరని నారుమడులు కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నామని మీరే ఆదుకోవాలని రైతులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ గ్రామానికి వెళ్ళినా కూటమి ప్రభుత్వం నాయకుల అవినీతి కథలు రైతుల ఆవేదనలు వినలేకన్నామని అన్నారు. జగనన్న హయాంలో రైతే రాజు అన్నట్లు రైతుల పక్షాన మా పార్టీ నిలబడిందని కూటమి ప్రభుత్వం అనితీని ప్రశ్నించే వారు ఎవ్వరు లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఏ గ్రామానికి వెళ్ళిన ఇవే సమస్యలు వింటున్నానని ఆదుకోవాలని వారు గోడు వెల్ల బుచ్చుతున్నారని మా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని అన్నింటిని మీరు తమ ఖాతాలో వేసుకున్నారని వీరి అవినీతిని ఎదిరిస్తాం తప్ప భయపడేది లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి,దాసరి బాస్కర్‌గౌడ్ ,గిరి,నవకోటి నరేంద్ర,అధిక సంఖ్యలో రైతులు పాల్గోన్నారు.

రహదారి భద్రతలను తప్పనిసరిగా పాటించాలి

కావలి, నవంబర్ 27 ప్రభాతవార్త : రహదారి భద్రతలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ఉండాలని రవాణా అధికారి మురళీధర్ విద్యార్థులను కోరారు. బోగోలు మండలం, కడనూతల గ్రామంలో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రతపై రవాణాశాఖ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ఆధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మురళీదర్ పాల్గొని ప్రసంగించారు. ముఖ్యంగా రహదారిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. కళాశాలలోని బస్సుల్లో ఉండాల్సిన అగ్నిమాపక యంత్రాల, ఎమర్జెన్సీ విండో, ప్రధమ చికిత్స ల కిట్లు తదితర వాటిని ఉపయోగించే విదానం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఎంవిఐ ఆర్.సుందరరావు, ఏఎంవిఐలు కరుణాకరన్, లక్ష్మిబాయి, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనదారులు ప్రభుత్వం నిబంధనలను పాటించాలి : ఎస్ఐ శివరాకేష్

మనుబోలు నవంబర్ 27 ప్రభాతవార్త : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం నాడు జాతీయ రహదారి వద్ద పలు కూడళ్లలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అతి క్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ శివరాకేష్ ప్రజలను సున్నితంగా హెచ్చరించారు. మన జాగ్రత్తలు వహించినా ఎదుటి వారి వలన కూడా ప్రమాదాలు జరగవచ్చునని కావులన హెల్మట్ ,ఇన్సూరెన్స్ తప్పనిసరి అని ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే ప్రమాదాలకు గురౌతున్నారని కావున నిబంధనలకు ప్రతి ఒక్కరు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌స్టేషన్ సిబ్బంది,చేరెడ్డి పద్మనాభరెడ్డి, వాహనదారులు పాల్గోన్నారు.

కుష్టువ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి జిల్లా వైద్యాదికారి సుజాత

కావలి, నవంబర్ 27 ప్రభాతవార్త :కుష్టువ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదించి వారి సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత తెలియజేవారు. రాష్ట్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఈనెల 17నుంచి 30వ తేది వరకు జరుగుతున్న కుష్టువ్యాది సర్వే తనిఖీ నిమిత్తం కావలిలో పుల్లారెడ్డినగర్, రాజీవ్ నగర్‌ల్లో సర్వే తీరును పరిశీలించారు. డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయ ప్రాంగణంలో డివిజన్‌లోని ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, ఆర్‌సిహెచ్ 2.0పై జరుగుతున్న సర్వేపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వల్లీ, డిఎంహెచ్ఓ డాక్టర్ బ్రిజిత, అర్బన్ మెడికల్ అఫీసర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మర్రిపాడు మండలంలో రైతన్న మీకోసం

మర్రిపాడు ,నవంబరు27ప్రభాతవార్త: రైతుల ఆదాయాన్ని పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెటికమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు గురువారం మర్రిపాడు మండలం పిఎన్‌పల్లి, చుంచులూరు పంచాయతీలో మండల వ్యవసాయాధికారి ఎన్.కవిత, రైతులు, రైతు నాయకులు, కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎఎంసి చైర్మెన్ జనార్ధన్‌నాయుడు రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సాగునీటి సదుపాయాలు , ఎరువుల లభ్యత, పంటల మార్కెటింగ్, మద్దతు ధర వంటి అంశాలపై వివరాలు సేకరించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఆధునిక సాగు పద్ధతులు అవలంభిస్తూ దిగుబడులను పెంచుకునే దిశగా ముందడుగు వేయాలని సూచించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, శిక్షణ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతి రైతుకు చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమం ద్వారా రైతులు మరింత ఉత్సాహంతో సాగు పనులు చేపట్టేందుకు ప్రోత్సాహం లభించిందన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన

అనుమనముద్రంపేట,నవంబరు27ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్లో గురువారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వేమారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలపై, గుడ్‌టచ్-బ్యాడ్ టచ్ విషయాలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు విద్యార్థి లు చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అలా చేయడం మంచి పద్ధతి కాదని, విద్యార్థులు తమ భవిష్యత్తును చక్కగా నిర్మించుకోవాలని, బాధ్యతనెరిగి తల్లిదండ్రులకు ,పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. 10వ తరగతిలో ఎస్ఎ రైటింగ్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులను సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశల కరస్పాండెంట్ సి.హెచ్.వి.రమణారెడ్డి, డైరెక్టర్ కె.దొరస్వామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

దగదర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిడాక్టర్ సుజాత వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి రోజుకి ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆమె ల్యాబ్‌ను సందర్శించి ల్యాబ్ టెక్నిషియన్‌ను ఏ పరీక్షలు చేస్తున్నారని అడిగారు. ఆ తర్వాత, ఆమె వైద్యులతో సమావేశమై సీజన్ వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లెప్రసీ సర్వే ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల, డాక్టర్ అలేఖ్య, ఎన్.కొండారెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.విజయమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ వైద్య సిబ్బంది రవీంద్ర, కల్పన తదితరులు పాల్గొన్నారు.

నీకో న్యాయం నాకో న్యాయమా కోటంరెడ్డి....?

నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 27, ప్రభాతవార్త : గురువారం స్థానిక నెల్లూరు ప్రెస్ క్లబ్ భవన్‌లో నెల్లూరు మేయర్ పొట్లూరు స్రవంతి భర్త జయవర్ధన్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తనపై విమర్శలు చేస్తున్న వారిని ఒక రేంజ్‌లో ప్రతి విమర్శ చేశారు తొలుత తన మాతృమూర్తి పైన చాలా గౌరవం ఉందని ప్రతి ఇంట్లో చిన్న చిన్న గొడవలు అనేది సహజమని అలాగే తన ఇంట్లో కూడా ఉన్నాయని తెలిపారు బయట తన అమ్మకు తనకు డబ్బు లావాదేవీల్లో గొడవలు జరుగుతున్నాయని వచ్చిన మాట వాస్తవమేనని తనను కుటుంబానికి చెందిన చిన్నప్పటి నుండి అత్యంత ఆప్యాయంగా తనను పెంచారని అలాగే రాజకీయాల్లో వస్తున్నామని తెలిసి అప్పో సప్పో చేసి కొంత నగదు తనకు ఇచ్చిందని ఆ డబ్బు మొత్తం రూరల్ ఎమ్మెల్యే కోసమే ఖర్చు పెట్టానని జయవర్ధన్ తెలుపుకొచ్చారు. ఓకే మంచం ఒకే కంచం అని చెప్పుకొని తిరిగే నాయకులు తాను పెట్టే ప్రెస్‌మీట్‌లను కుటుంబ సమేతంగా వీక్షించి చాలా ఆనంద పడుతున్నారని తెలుపుకొచ్చారు. అలాగే తన భార్యపై తనపై అత్యంత గౌరవం ఉందని మా జీవితాల్లోకి ఎవరు విమర్శించే హక్కు లేదని తెలిపారు రూరల్ ఎమ్మెల్యే తనను అన్యాయం చేశాడని పోతనతో రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారని ఓకే మంచం ఒకే కంచం అనే చెప్పుకొని తిరిగే వ్యక్తి లంబోదర సెంటర్లో 10 కోట్ల రూపాయలు వినాయకుడు చందా కింద దండాలని దానికి రెండు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 8 కోట్ల రూపాయలు ఎవరికి చెందాయో తనకు చెప్పిన రోజులు మరిచిపోవద్దని గుర్తు చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎన్నికలు ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత గెలిచిన తర్వాత ప్రెస్ మీట్ పెట్టి కుటుంబాలకు సంబంధించి మాట్లాడదలచుకోలేదని కుటుంబాల జోలికి వెళ్లకూడదని ఈ రోజు మా కుటుంబానికి జోలికి వస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యే కూతురైన భార్య అయినా గిరిధర్ రెడ్డి వాళ్ల భార్య అయినా నాకు చాలా గౌరవమని కానీ శ్రీధర్ రెడ్డి దొక్షికం గురించే నో పోరాటం శ్రీధర్ రెడ్డికి సవాల్ చేశారు నీకో న్యాయం నాకో న్యాయమా కోటంరెడ్డి నెల్లూరు రూరల్ శాసనసభ్యులకు సవాల్ చేశారు నువ్వు పెట్టిన బిక్ష వల్లే నేను, నా భార్య స్రవంతి ఈ స్థాయిలో ఉన్నామని నీ అనుచరులు చేత నానా మాటలు అనిపిస్తూ ప్రేస్మీట్లు పెట్టిస్తున్నావని మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ ఆరోపించారు. కార్పొరేటర్ స్థాయికి తగని నీకు జగన్ మోహన్ రెడ్డి పెట్టింది ఏమిటో తెలుసుకోవాలన్నారు. నీకో న్యాయం నాకో న్యాయమా అని నిలదీశారు. ఏకగ్రీవంగా నా భార్య గెలిస్తే నేను నీకు ఇచ్చిన పది లక్షలు ఏమయ్యాయో తెలపాలన్నారు. మేము అవినీతి చేస్తున్నామని ఆరోపణలు కొంతమంది చేత కావాలని చేపిస్తున్నారు అన్నారు. మీ అనుయాయులు వినాయక చవితికి దండిన చందా 10 కోట్లు ఎక్కడికి పోయాయో తెలపాలన్నారు. బెంగళూరు నుండి కారులో ఎందుకు పరిగెట్టాల్సొచ్చిందో తెలిపితే ప్రజలు సంతోషిస్తారు అన్నారు. మాగుంట లేఔట్ లో 20 కోట్ల ఇల్లు, బెంగళూరులో 100 కోట్ల షాపింగ్ కాంప్లెక్స్, హైదరాబాదులో 30 కోట్ల విల్లా ఎలా వచ్చిందో తెలిపితే అందరూ ఆ పద్ధతిని అనుసరిస్తారన్నారు. ఈ మధ్యన వ్యాపారాలు చేస్తున్నామని తమరు తెలిపారు సంతోషం. నువ్వు నీ తమ్ముడు వ్యాపారాలు దండుకోవడం దోచుకోవడమే. ఎక్కడ ప్రభుత్వ భూములు ఉంటే అక్కడ డాట్ పెట్టి పక్కన ఉన్న 20 ఎకరాలు భూమి కొని అధికారులను వాడుకొని తెలివిగా పోతన ప్రతాపరెడ్డి ద్వారా వెంచర్ వేయిస్తారన్నారు. అక్రమంగా రెవిన్యూ, ఇరిగేషన్, దేవాలయ, మున్సిపల్ భూములు ఆక్రమించి చిన్న వెంచర్ను పెద్ద వెంచర్గా చేసి దోచుకోవడమే మీ వ్యాపారం. ఎవరైనా ప్లాట్లు, వెంచర్లు వేస్తే వారి దగ్గర వాటాలు తీసుకోవడమే మీ పని అని అన్నారు. మిమ్మల్ని ఎదిరిస్తే నన్ను చంపుతారని తెలుసు అయినా గిరిజనుల కోసం త్యాగానికి వెనుకాడనని అన్నారు. మీ అన్నదమ్ముల బారిన పడ్డ ఎందరో ఫోన్లు చేసి మీ అరాచకాలు తెలియజేస్తున్నారన్నారు. వారి కోసం అయినా నేను నిలబడతానని అన్నారు. మద్దతు ఇచ్చిన గిరిజనులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పొదలకూరు సీహెచ్‌సీలో జనరల్ ఫిజీషియన్‌గా డాక్టర్ రాజేశ్వరి, యం.డి

పొదలకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త: పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజేశ్వరి బుధవారం బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ రాజేశ్వరి రెగ్యులర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్‌గా విధులో జాయిన్ అయ్యారు. ఇక నుండి ప్రతిరోజు పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓపి సేవలు అందుబాటులో ఉంటారు. నూతనంగా విధుల్లో చేరిన ఆమెను ఆసుపత్రి సిబ్బంది, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్ అభినందనలు తెలిపారు. పొదలకూరు మండల చుట్టుపక్కల ఉన్న బిపి, షుగర్, పక్షవాతం, అన్ని రకమైన విష జ్వరాలు, థైరాయిడ్, పాము కాటు, పాయిజన్ కేసులు, మొదలగు అన్ని రకాల జబ్బులకు చికిత్స అందించబడుతుందన్నారు. అందువల్ల పొదలకూరు మండల చుట్టుపక్కల గ్రామస్తులు అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ప్రసాద్ తెలిపారు.

ఘనంగా శ్రీ కరేశ్వర స్వామి దేవస్థానంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

తోటపల్లి గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త : తోటపల్లి గూడూరు ఉన్న అతిపురాతనమైన శ్రీ కరేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు అధికారి కంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోమ్మి సురేంద్ర మాట్లాడుతూ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనుమతితో మన్నెం నీలిమను దేవస్థాన కమిటీ చైర్మన్‌గా నియమించినట్లు ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన ఈ దేవస్థానం అత్యంత ప్రాచీనమైన పుణ్యక్షేత్రమైందని, ఆలయ అభివృద్ధికి ప్రత్యేక పథకం రూపొందించాలని సూచించారు. దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో శాసనసభ్యులు సోమిరెడ్డి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం నిరంతరం ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తుండగా, మాజీ మంత్రి ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు సమంజసం కాదని బోమ్మి సురేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, విజయ డైరీ డైరెక్టర్ చిన్నబాబు రెడ్డి, ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్, మన్నెం మధుసూదన గౌడ్, చింతోపు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆపద్బాంధవుడు మాగుంట రమణారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు సుధీర్ బాబు, నెల్లిపూడి సుధాకర్, తాళ్లూరు వెంకట రమణయ్య, జీవరత్నం, కోటయ్య నాయుడు ఆలయ అధికారులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు ఆర్థికాభివృద్ధి

సీతారామపురం నవంబర్ 27 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందని సొసైటీ అధ్యక్షులు సోమన బోయిన రాజశేఖర్ తెలిపారు.గురువారం సీతారామ పురంలోని మెయిన్ బజార్‌లో రైతన్న నీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు వ్యవసాయ సచివాలయ సిబ్బందితో కలిసి కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచి గురించి కరపత్రాల ద్వారా తెలియజేశామన్నారు.రైతులు అభివృద్ధి చెందడానికి కూటమి ప్రభుత్వం అనేక విదాల చర్యలు చేపట్టిందని అన్నారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.చెన్నారెడ్డి,మండల టిడిపి యూత్ అధ్యక్షులు పసుపులేటి వికాస్ బాబు, మండల జనసేన నాయకుడు బోగినేని కాశిరత్తయ్య, త్రాగునీటి సంఘం అధ్యక్షులు నీలి రత్తయ్య, జడ్‌పిహెచ్‌ఎస్ ఆదర్శ పాఠశాల చైర్మన్‌లు తోట ఏడుకొండలు నారిశెట్టి అల్లూరయ్య,టిడిపి సీనియర్‌నాయకులు షేక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్ జి జి ఓ అసోసియేషన్ సభ్యత్వ నమోదు

విడవలూరు,నవంబర్ 27 ప్రభాతవార్త : విడవలూరు మండలంలోని కోవూరు తాలూకా ఏపీఎన్ జిజిఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. వచ్చే వారంలో జరిగే ఏ పి ఎన్ జి జి ఓ ఎన్నిక ప్రక్రియలో భాగంగా తహశీల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వ వైద్యశాల, కళాశాలలో సభ్యత్వం నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్ జి జి ఓ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పి.కిరణ్ కుమార్, కోవూరు తాలూకా ప్రెసిడెంట్ ఎస్.కె దిలీప్, సెక్రెటరీ కోటేష్, కోవూరు తాలూకా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బాలచంద్ర, గోడ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన ఎంఇఒ

సీతారామపురం నవంబర్ 27 ప్రభాతవార్త : సీతారామపురంలోని పడమటి వీధిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఇఒ షేక్ మస్తాన్ వలి ఆఖస్మికంగా తనిఖి చేశారు. ఇంగ్లీషు ,గణితం సబ్జెక్టులలో పిల్లల ప్రావీణ్యతను పరీక్షించి ఒకటో తరగతిలో వెయ్యి వరకు అంకెలను వ్రాసి కూడికలు తీసి వేతలను చక్క గా చేసిన ఆకుల మోహిత్ అనే విద్యార్థిని అభినంది ంచారు. అదే పాఠశాలలో ఒకటి నుండి 5 తరగతుల విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ డేస్‌లైన్ సర్వే నిర్వహిస్తున్న సిఆర్ఎంటి కిలారి వెంకటేశ్వర్లు డైట్ విద్యార్థి డి.ప్రీతి సర్వేలు పరిశీలిస్తున్నారు.

చోరీకి పాల్పడిన నలుగురు దుండగులు.. ఇద్దరు పోలీసుల అదుపులో

దగదర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త : దగదర్తి మండల ప్రాంతమైన తడకలూరు గ్రామంలో బుధవారం అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు చోరీ ప్రయత్నం చేశారు. గ్రామస్తుల కథనం మేరకు.. అర్ధరాత్రి సమయంలో నలుగురు వ్యక్తులు గ్రామంలో చొరబడి దొంగతనానికి ప్రయత్నించారు. అది గమనించిన గ్రామస్తులు గుర్తు తెలియని వ్యక్తులుగా గమనించి వారిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పి పారిపోయేదానికి ప్రయత్నించారు. వచ్చిన నలుగురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులను గ్రామస్తులు పట్టుకున్నారు. వారి దగ్గర దొంగతనానికి చేసేదానికి సంబంధించిన వస్తువుల ఉన్నాయని, గ్రామస్తులు చెబుతున్నారు. ఆ ఇద్దరు వ్యక్తుల్ని దగదర్తి పోలీసు స్టేషన్‌కి తీసుకువచ్చి పోలీసులకు అప్పగించారు. ఎస్సై జంపని కుమార్ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల్ని విచారించామని రేగడిచిలక, నాయుడుపాలెం గ్రామానికి సంబంధించిన వ్యక్తులుగా చెప్తున్నారని, ఆ మిగిలిన ఇద్దరిని కూడా పట్టుకుంటామని చెప్పారు. గ్రామస్తులు మాట్లాడుతూ అర్ధరాత్రి దొంగతనాలకు గురి కాకుండా పోలీసు సిబ్బంది గట్టిగా నిఘా పెట్టాలని కోరుతున్నారు.

29న జాబ్ మేళా : ఎమ్మెల్యే

కందుకూరు నవంబరు 27, ప్రభాతవార్త : ఈ నెల 29వ తేదీన కందుకూరులో రాష్ట్రనైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగే ఈ జాబ్ మేళాలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన నున్నారు.కందుకూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి అర్హత గలవారు సంబంధిత పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని, అలాట్మెంట్ లెటర్‌తో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన సూచించారు. పూర్తివివరాలకు 7286822789, 63015 43185 నంబర్లులో సంప్రదించాలని కోరారు. ఇందులో మొత్తం 15కు పైగా కంపెనీలు పాల్గొంటాయని, 910 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.నియోజకవర్గంలో ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు.

మేరా యువ భారత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

విజయమూరు, నవంబర్ 27, ప్రభాతవార్త : విజయమూరులోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మేరా యువ భారత్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా మేరా యువ భారత్ యూత్ ఆఫీసర్ ఏ.మహేంద్రరెడ్డి, విజయమూరు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి క్రీడలను ప్రారంభించారు. క్రీడలను ఉద్దేశించి జిల్లా యూత్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులతో మానసిక ఆరోగ్య, దృఢమైన మనిషి క్రీడలలో పాల్గొనే ఉత్సాహాన్ని తీసుకొచ్చే విధంగా, ఆరోగ్య సమస్యలు లేకుండా మంచి ఫిట్ నెస్‌ను కలిగిస్తుంది, అలాగే ఈ బ్లాక్ లెవల్ క్రీడా పోటీలలో పాల్గొన్న ఆడిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో ఫస్ట్, సెకండ్, థర్డ్ వారిని గుర్తించి జిల్లా లెవల్‌లో ఈ స్పోర్ట్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అలాగే ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు చెడు అలవాట్లకు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడా రంగం వైపు వెళ్లాలని సూచించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుంది. అలాగే ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విజయమూరు క్లస్టర్ లెవల్‌లో నిర్వహించడం మంచి పరిణామం అలాగే ఈ రోజు కొండాపురం కలిగిరి, విజయమూరు బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌ను జిల్లా యూత్ ఆఫీసర్ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించడం మంచి పరిణామం ఈ యొక్క అవకాశాన్ని యువత 16 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల లోపల వారు సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబంలో క్రీడాకారులని తయారు చేసే విధంగా ఈ రోజు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు యూత్‌ను ముందుకు తీసుకెళ్లి వారికి అవసరమైన క్రీడలకుసంబంధించి అన్ని సౌకర్యాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మనకి అందిస్తుంది. ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రతి స్పోర్ట్స్

త్రీఫేస్ లైన్ ఏర్పాటు

బిట్రగుంట నవంబర్ 27ప్రభాతవార్త : బోగోలు మేజర్ పంచాయతీ లోని చెంచులక్ష్మ పురం గిరిజన కాలనీ లో గురువారం సింగిల్ ఫేస్ లైన్ ను నూతన స్తంభాలు వేసి త్రీఫేస్ లైన్ గా మార్చడం జరిగిందని ట్రాన్స్కో ఏఈ జడరాయ తెలిపారు. మండలంలో కావలి ఎంఎల్ఏ డివి కృష్ణారెడ్డి సూచనలు మేరకు అవసరం అయిన చోట్ల కొత్త స్తంబాలు, ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేస్తునట్టు అయన పేర్కొన్నారు.

రక్తదానంపై అవగాహన చేసుకోవాలి

కోవూరు, నవంబరు 27 ప్రభాతవార్త : కోవూరు లోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురు వారం జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 450 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు పి. శ్రీహరి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ప్రత్యేకంఆ చొరవ తీసుకుని రక్తం గ్రూపు నిర్ధారణ చేసి వారికి కార్డులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచి రక్తదానంపై అవగాహన చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువకుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు అర్హులన్నారు. రక్తదానం చేస్తే శరీరం బలహీనపడుతుందనే అపోహ ఉందని అది సరికాదన్నారు. రక్తదానంపై గ్రామాల్లో అవగాహణ కల్పించేలా విద్యార్థులు కూడా తగు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం బ్లడ్ గ్రూపింగ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌస్ బాషా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలకోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

భోజనం ప్యాకెట్లు వితరణ

కావలి, నవంబర్ 27 ప్రభాతవార్త : కావలి పట్టణంలోని వెంగళరావు నగర్‌లో నివాసం ఉన్న షేక్ మస్తాన్, గౌషియాల మనవుడు, కొడుక, కోడలు షేక్ నిషాద్ జాహ్నవిల దంపతుల కుమారుడైన సేక్ రాయన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్తాపక అధ్యక్షులు సురేంద్ర భోజనం ప్యాకెట్ల వితరణ చేశారు. పట్టణ పరిసర ప్రాంతాలైన బుడంగుంట, నక్కలోళ్ళకాలనీలోని పేదలకు ఈ భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థచే పేదలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు లోన్‌మేళా

కావలి, నవంబర్ 27 ప్రభాతవార్త : కావలి మున్సి పాలిటిలో కమిషనర్ శ్రావన్ ఆధ్వర్యంలో గురువారం టిడ్కో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి టిడ్కో లబ్ధిదారులు ఈజీ హోమ్ పైనాన్స్‌చే లోన్‌లను తీసు కోవచ్చునన్నారు. లోనిబిల్ వయస్సు ఎక్కువ మొదల గు కారణాల వల్ల బ్యాంకు రుణమంజూరుకు నివాకరించగా వారి స్వంత ఇంటి కల నెరవేర్చుకలేని వారికోసం కూటమి ప్రభుత్వం ఈజీ హోమ్‌పైనాన్స్‌చే రుణ మంజూరుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఈనెల 29న లోన్‌మేళాను తిరిగి నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి లబ్ధిదారులు డాక్యుమెంట్లు, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు ఖాతా ఓరిజనల్స్ తీసుకురావాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో డిసిఓ రామసుబ్బారావు, ఈజీ హోమ్ పైనాన్స్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సిఎంఎం భారతి, సిఓలు కొండయ్య, విజయప్రతాప్, అరుణకుమారి, ప్రసన్న, సునీత, జనార్థన్, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దు: డాక్టర్ శ్రీరామ్ మనోహర్‌బాబు

కావలి, నవంబర్ 27 ప్రభాతవార్త
:మాదక ద్రవ్యాల తో జీవితం నాశనం చేసుకోరాదని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీరామ్ మనోహర్ బాబు కోరారు. ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో గురువా రం డ్రగ్స్ వ్యతిరేక అవాగాహన కార్యక్రమం హెచ్ఎం జగన్నాద్ ఆధ్వర్య లో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ మాట్లా డుతూ డ్రగ్స్ వినియోగం సరదాగా ప్రారంభమై జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. ఈ డ్రగ్స్ వినియోగం శరీరంలోని పలు అవయవాలను దెబ్బతీసి మరణానికి దారితీస్తుందన్నారు. రూరల్ సిఐ బాలకృష్ణ మాట్లాడుతూ సిగరేట్ తాగినపుడు సరదాగానే ఉంటుందని చివరకు అది క్యాన్సర్‌వ్యాధికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. న్యాయవాది బెజవాడ అభిసాగర్ మాట్లాడుతూ వినియోగ నివారణకు ఎండిపిఎస్ చట్టం భారతదేశంలో మాదకద్రవ్యాల ఉత్పత్తి తయారీ సాగు, స్వాదీనం, అబమ్మకం, కొనుగోలు, రవాణా, నిల్వలను నిషేదిస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్; జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ జి.హరినాథ్‌లు పాలొగన్నారు.

భారతీయ కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా వినయ్‌నారాయణ

బుచ్చి నవంబర్ 27ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన చేవూరు వినయ్‌నారాయణను భారతీయ కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తు కిసాన్‌మోర్చ రాష్ట్ర అద్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా వినయ్‌నారాయణ అభిమానులు ఆయనను అభినందించారు. వినయ్ నారాయణ చిన్ననతనం నుండి ఆర్ఎస్ఎస్, లో విద్యార్థి దశలో ఎబివిపిలో, తరువాత బిజెపిఎంలో పనిచేసి వున్నారు. బిజెపిఎంలో జిల్లా కార్యదర్శిగా కూడా చేసి వున్నారు. ఎన్నో ఉద్యమాలు చేశాడు.రైతుల సమస్యల పట్ల పోరాటం జరిపారు. ఈసందర్భంగా జొన్న వాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ కీలుకుప్ప శ్రీనివాస్ యాదవ్, బిజెపిఎం జిల్లా కార్యదర్శి గెండి పెంచలక్రిష్ణ, బిజెపి నాయకులు దాసరి అనీల్, గాదంశెట్టి సురేష్, తాల్లపరెడ్డి శివకుమార్‌రెడ్డి, గెండి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లను రక్షించండి -చదివించండి

ఆత్మకూరు ,నవంబరు27ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జడ్పీహైస్కూల్లో ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సునీలత ఆధ్వర్యంలో గురువారం భేటీ బచావో-భేటీ పడావో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించండి – చదివించండి అని పిలుపునిచ్చారు. విద్యను ప్రోత్సహించడానికి , దేశంలో బాలికల సంఖ్య తగ్గిపోకుండా చూడడానికి , లింగవివక్ష సమస్యలను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం భేటి బచావో-భేటి పడావో పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం బాలికల సంక్షేమ సేవలకు సంబంధించిన అవగాహన పెంచడం వారి సాధికారతను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కావున బాలికలు ఈ విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. బాలికలు ఉన్నత విద్యను పొందేలా చేయడం, బాలికల పట్ల సమాజంలో ఉన్న పక్షపాత ధోరణిని మార్చేలా విద్యార్థులు చూడాలన్నారు. అదేవిధంగా బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను తెలుసుకోవాలని అవి జరగకుండా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని , ఆవిధంగా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలన్నారు. బాలికలు తమకు ఇబ్బందులు జరగకుండా అన్ని విషయాలను గురించి తెలుసుకొని సమాజంలో మెలగాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో హైస్కూల్ ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్తలు , విద్యార్థులు పాల్గొన్నారు.

హైస్పీడ్ వాహనాల పరుగుకు కళ్లెం వేయండి

బిట్రగుంట నవంబర్ 27ప్రభాతవార్త : బోగోలు, విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీ ల్లో ద్విచక్రవా హనాలు హైస్పీడ్ తో నడపటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నడిపే వారి వద్ద సరియైన లైసెన్స్‌లు ఉండకపోవడం, శబ్ద కాలుష్యం ఎక్కువగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. మైనారిటీ తీరని వారు కూడా వాహనాలు నడుపుతూ ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. దీనిపైన పోలీస్ నిఘా పెట్టి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంత అయినా ఉంది.

పీ-4 కార్యాలయ పనులు మరింత వేగవంతం

కోవూరు,నవంబరు27 ప్రభాతవార్త : కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో పీ-4 కార్యాల యానికి సంబంధించిన పనులను గురువారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ట్రాన్స్‌కో డీఈ మధుసూ దన్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రాంగణంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

కోవూరు ప్రాజెక్టు సీడీపీవోను బదిలీ చేయాలి

కోవూరు, నవంబరు 27 ప్రభాతవార్త : కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టులో సీడీపీ వోగా పనిచేస్తున్న టి. శారదను వెంటనే బదిలీ చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ నేతలు వై. సుజాతమ్మ, రేహనా బేగం, ఎల్‌పీ శేషమ్మలు డిమాండ్ చేశారు. కోవూరులోని సీపీఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లా డుతూ ఈ ప్రాజెక్టు సీడీపీవోగా వచ్చిన శారద అంగన్‌వాడీ కార్యకర్తలను , సూపర్‌వైజర్లను రకరకాలుగా కించపరుస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అంగన్‌వాడీ టీచర్ల దగ్గర వ్యక్తిగత విషయాలు మాట్లాడి కించపరచడం , హేళనగా మాట్లాడడం చేస్తుందన్నారు. ఈ అధికారి వైఖరికి అంగన్‌వాడీ కార్యకర్తలు మనస్థాపానికి గురవుతున్నారన్నారు. ప్రస్తుతం సక్రమంగా పనిచేయని ఈ ఫోన్లతో ఆన్‌లైన్ వర్క్ చేయడం చాలా కష్టంగా ఉందని, ఫోన్లు మార్చమని అడిగినా సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కంటే తాము ఎక్కువగా ఫోన్లలో పనిచేస్తున్నా .. ఈ అధికారి మాట్లాడే మాటలకు తాము అనారోగ్యం బారిన పడాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సీడీపీవోను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు శేషయ్య, బుజ్జయ్య, తదితరులు ఉన్నారు.

గృహ నిర్మాణ శాఖలో జరిగిన అవినీతిపై సమగ్ర పరిశీలన జరపాలి

నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్ 27 ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణ రంగంలో అనేక చోట్ల ఆ శాఖ అధికారులు అవకతవకలకు పాల్పడ్డారని, తద్వారా ప్రజాధనం దుర్వినియోగం అయిందని బీజేపీ నేత మిడతల రమేష్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన గృహ నిర్మాణ శాఖ ఎండీ అరుణ్ బాబును కలిసి వినతిపత్రం అందజేశారు. గడిచిన ఐదేళ్ల కాలంలో గృహ నిర్మాణ రంగంలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు బిల్లులు మంజూరు చేసి ఆ శాఖ అధికారులు ప్రజాధనాన్ని దోచుకున్నారని వివరించారు. పలు కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పూర్తికాక మొండి గోడలు దర్శనమిస్తున్నాయని, అలాంటి చోట్ల కూడా గత ప్రభుత్వంలో ఇళ్లన్నీ పూర్తయినట్లుగా బిల్లులు మంజూరు కావడంతో ఆశించిన లక్ష్యానికి తూట్లు పడ్డాయని చెప్పారు. నెల్లూరు జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ఇళ్లపై ప్రత్యేక బృందంతో సమగ్ర పరిశీలన జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. నిధుల దుర్వినియోగాన్ని బట్టబయలు చేయాలని ఆ వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

ఉదయగిరి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఉదయగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త
మండల కేంద్రమైన ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉదయగిరి తాలూకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2025-2028 సంవత్సరానికి నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల అధికారిగా నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ జావీద్ ఆధ్వర్యంలో ఎన్నిక, సహాయ ఎన్నికల అధికారిగా నెల్లూరు సిటీ కార్యదర్శి వి.ఫణీంద్ర వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లాప్రెసిడెంట్ బి.సుధాకర్‌రెడ్డి పాల్గొని నూతనంగా ఎన్నికబడిన సంఘం సభ్యులను అభినందించి పూలమాల, శాలువాలతో సన్మానించడం జరిగింది. కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ మజీజ్, అసోసియేట్ ప్రెసిడెంట్ సి.జగన్ మోహన్, కార్యదర్శి బి.ప్రవీణ్‌కుమార్, ట్రెజరర్ ఎండీ రియాజ్, ఉపాధ్యక్షులు ఖాజా ముబారక్, వి.రమాదేవి, కార్యనిర్వాహక కార్యదర్శి ఏ.పెంచలరావు, సంయుక్త కార్యదర్శి ఎండీ మన్సూర్ అలీ, ఎం.లింగరాజు, వి.శ్రీదేవి తదితర శాఖల ఉద్యోగస్తులు ప్రమాణ స్వీకారం చేశారు.

కృష్ణంపల్లి గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం

ఉదయగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త :
ఉదయగిరి మండల పరిధిలోని కృష్ణంపల్లి సచివాలయం పరిధిలో గురువారం రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏవో విజయ్ భాస్కర్ మాట్లాడుతూ పంచాయతీలోని కృష్ణంపల్లిలో రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరుశాతం రాయితీపై మిగతా రైతులకు 90 శాతం రాయితీపై బిందు సేద్య పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే డిమాండ్ ఆధారిత పంటలు, డ్రిప్, స్ప్రింక్లర్ సదుపాయాల గురించి వివరించడం జరిగింది. అలాగే సమగ్ర సస్యరక్షణ చర్యలు రైతులకు పుస్తకం పంటలు విత్తన శుద్ధి తదితర అంశాలపై కార్యక్రమంలో ఏవో విజయభాస్కర్, వీఏఏ అసిస్టెంట్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

యంసీ పౌండేషన్ ద్వారా డిగ్రీ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

తానంచర్ల(రాపూరు), నవంబరు27ప్రభాతవార్త :
యంసీ పౌండేషన్ ద్వారా రాపూరులోని ప్రభుత్వడిగ్రీ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులకు యూనీఫామ్‌ను పౌండేషన్ వ్యవస్థాపకులు జిల్లా సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూ రు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెట్టుకూరు ధనుం జయ రెడ్డి మాట్లాడుతూ ఈ యంసీ పౌండేషన్‌ను దివంగత రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తన బావగారైన చెన్ను బాలకృష్ణా రెడ్డి, తాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు యూనీఫామ్ అందిం చాలని కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంతయ్య రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అయిన చెన్ను అశోక్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు కళాశాలలోని 70 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి 70 జతల చొప్పున యూనీఫామ్ అందజేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు ఈ యూనీఫామ్ కుట్టించేందుకు అవసరమైన నగదును తాను వ్యక్తిగతంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ హనుమంతయ్య, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థు లు యంసీ పౌండేషన్ నిర్వాహకులకు శాలువా కప్పి, ఘనంగా సత్కరించి అడిగిన వెంటనే సాయం చేసినం దుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు సొసైటీ ఆధ్యక్షుడు దందోలు వెంకటే శ్వర రెడ్డి, రాపూరు క్లస్టర్ 3 ఇన్‌చార్జ్ నల్లవల్ల వెంకటరమణా రెడ్డి, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వున్నారు.

మాకు న్యాయం చేయాలంటూ జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి

నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 27, ప్రభాతవార్త :
ప్రభుత్వం తమకు పంపిణీ చేసిన నివేశనా స్థలాలలో ఇల్లు నిర్మించుకునేలా చూడాలని మండల కేంద్రమైన కలువాయికి చెందిన ఢిల్లీ రమాదేవి, సత్తు విజయమ్మ, పామూరు అనూష తదితర 18 మంది బాధితులు గురువారం జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. 2019లో కలువాయిలోని 9301 సర్వే నెంబర్లో ఒక్కొక్కరికి 2.50 సెంట్లు ఇంటి నివేశన స్థలాలు పంపిణీ చేశారన్న వారు అప్పటి తహసిల్దార్ నాగరాజు అప్పటి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చేతుల మీదుగా ఆ పట్టాలు మాకు ఇచ్చారన్నారు. తమకు ఇచ్చిన స్థలాలలో ఇల్లు నిర్మించుకు ందామని పనులు మొదలుపెట్టుకుంటుండగా కలువాయికి ఒక వ్యక్తి ఆ స్థలం తమదంటూ మమ్మల్ని అడ్డుక ంటున్నాడని 2008 లోనే పదిమంది పేర్లతో ఫోర్జరీ సంతకాలు సృష్టించి అధికారులు ఆ స్థలాలు తమకు ఇచ్చాడని చెపుతున్నాడన్నారు. 930 సర్వే నెంబర్లో తమకు ఆ పట్టాలు ఇచ్చారని ఆయన చెబుతున్న మాటలు నమ్మశక్యంగా లేవన్న బాధితులు 1999 లోనే సర్వే నెంబర్ 930ని 930-1, 930 – బిగా సబ్ డివిజన్ చేశారని దీన్నిబట్టి చూస్తే 2008 సంవత్సరంలో వారికి 930 సర్వే నెంబర్ పై పట్టాలు ఇచ్చేందుకు ఎటువంటి అవకాశం లేదున్నారు. ఇక వారి వద్ద ఉన్న పట్టాలపై ఉన్న తహసిల్దార్ (ఏసుదాసు) సంతకంగా ఉండగా అప్పటికే ఆయన ఉద్యోగ విరమణ చేసి ఉన్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి నిరుపేదలమైన మాకు న్యాయం చేయాలని వారా వినతి పత్రంలో జాయింట్ కలెక్టర్‌ను కోరారు

వైభవంగా అన్నదానం

కోవూరు, నవంబరు 27 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయి మందిరంలో మార్గశిర గురు వారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దాసరి హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

సర్వేలు మరింత వేగవంతం కావాలి

కోవూరు, నవంబరు 27 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సచివాలయ ఉద్యోగులతో గురువారం ఎంపీడీవో శ్రీహరిరెడ్డి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అర్హత కలిగిన వారికి ఈ నెల 30వ తేది లోగా గృహాల కోసం ఆన్‌లైన్‌లో చేపట్టిన దరఖాస్తు పూర్తి కావా లన్నారు. అదేవిధంగా ఈకేవైసీ సర్వే కూడా వేగవంతం చేయాలని ఆధార్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డులు అందించేలా సచివాలయ ఉద్యోగులు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించి బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు.

విద్యుత్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్

నెల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త – వైద్యం : జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం జిల్లాలోని అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ వినియోగదారుని మంచి సేవలను అందించి జిల్లాకు మంచి పేరు తీసుకురండి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషా త్మకంగా చేపడుతున్న పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌ను మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్క అధికారి సిబ్బంది కృషి చేయాలని వ్యూహాత్మక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సమర్థవంతమైన విద్యుత్ సేవలను ప్రజలకు అందించాలని, ప్రజల నమ్మకాన్ని పెంపొందించడం సేవలకు సంతృప్తిని కల్పించడం, సమాజంతో సాన్నిహిత్యం పెంచడం ఎంతో అవసరమని తెలిపారు. పారదర్శకత, బాధ్యతను పెంపొందించమని, వినియోగదారులకు సమయానికి సేవలు అందించడమని, విద్యుత్ సేవల సురక్షిత, సమర్థ వాడుకపై అవగాహన పెంపొందించమని తెలిపారు. వినియోగదారులు తమ బిల్లు వివరాలు, సేవల స్థితి, ఫిర్యాదు నమోదు, చెల్లింపులు చేయగలిగే యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలని తెలిపారు. ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, అత్యవసర సేవల కోసం ఫీల్డ్ టీమ్ సత్వర స్పందన అందిచాలని, సాంకేతిక పరిజ్ఞానం, సిబ్బంది నిర్వహణ ద్వారా సేవ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడం అవసరం అని తెలిపారు. వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించడమే మన ప్రధాన కర్తవ్యం అని కాబట్టి ఈ విషయంలో ఇంప్రూవ్‌మెంట్ ఉండాలని అన్నారు. అలాగే పీఎం సూర్యఘర్ సోలార్ విద్యుత్‌కు సంబంధించి ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు మునుపు రిజిస్ట్రేషన్ చేసి ఉన్నారని వారి దగ్గర నుంచి మ్యాండేటరీ ఫామ్స్ కలెక్ట్ చేయాలని ఇది యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని గవర్నమెంట్ వారు ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఫ్రీగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తున్నారని ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఈ పని చేస్తున్నారని తెలిపారు.
జిల్లాలో ఆర్డీఎస్ఎస్ స్కీం ద్వారా గ్రామీణ విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి– పారిశ్రామికీకరణకు స్వీకారం: జిల్లాలో ఆర్డీఎస్ఎస్(రివాంపుడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కిమ్) ద్వారా 400 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, 336 వ్యవసాయ ఫీడర్లను ఏర్పాటు చేస్తున్నారని జిల్లా అంతట ఈ పనులు జరుగుతున్నాయని ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్ వేగంగా పెరుగుతుందని, రైతులకు వ్యవసాయ ఫీడర్స్ ప్రత్యేకంగా ఏర్పాటు కావడం వల్ల వ్యవసాయానికి నిరాటంకంగా విద్యుత్ అందించడమే కాకుండా ఇతర వాణిజ్య గృహ వినియోగదారుడు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉంటుందని ప్రతి గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందించడంలో గ్రామీణ ప్రాంతాల్లో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కోల్డ్ స్టోరేజ్‌లు వర్క్ షాపులు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి తక్కువ ధరకు స్థలాలు అందుబాటులో ఉండడం తక్కువ పెట్టుబడితో పరిశ్రమ నెలకొల్పడానికి ఇది చక్కటి అవకాశంగా మారనుందని దీంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఆర్థిక అభివృద్ధి ప్రాంతీయ పారిశ్రామిక దోహదపడుతుందని తెలియజేశారు. వినియోగదారులకు అంతరాయాలు లేని మెరుగైన విద్యుత్‌ను అందించడం విద్యుత్ ఉద్యోగిగా మన ప్రధమ కర్తవ్యం అని ఏదైనా చిన్న అంతరాయం కలిగినప్పుడు వెంటనే వినియోగదారులు తెలిసే విధంగా ఏర్పాటు చేసుక

ఆటోను ఢీకున్న కారు - ఐదు మందికి గాయాలు

బుచ్చి నవంబర్ 27 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ముంబాయి రహదారిలో టోల్‌ప్లాజా సమీపంలో ఆటోను కారు ఢీకొన డంతో నలుగురికి గాయాలు అయ్యాయి. నెల్లూరువైపు వెళుతు న్న ఆటోను వెనుక వస్తున్న బైకును కలిగిరికి వెళుతున్న కారు డీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు కాగా, మరో నలుగురుకి స్వల్పగాయాలు అయ్యాయి. ఎస్‌ఐ సంతోష్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనాథ పిల్లలకు మన్నెమాలచే అన్నదానం

కావలి,నవంబర్27ప్రభాతవార్త: ఏఎంసి మాజీ ఛైర్మెన్, సీనియర్ నాయకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి మనువ రాలు మన్వికి పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యుల తో గురువారం విశాఖపట్టణంలోని ఆనాద పిల్లల ఆశ్రమ ంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆనాధ పిల్లల కు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలకు అవసరమైన వాటిని సమకూర్చి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సుకుమార్‌రెడ్డి తెలిపారు.

డాక్టర్ రామస్వామిని సత్కరించిన ఏఎంసి ఛైర్మెన్

కావలి, నవంబర్ 27 ప్రభాతవార్త : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ రామస్వామిని కావలి ఏఎంసి ఛైర్మెన్ పి.అలేఖ్య శ్రీకాంత్‌లు గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాటాలడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికై, ఆర్యవైశ్య నేత, పట్టణంలో ఓ ప్రముఖ డాక్టర్‌గా, మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి అధినేత, ఎముకులు, కీళ్లు వ్యాదులు నిపుణులుగా డాక్టర్ రామస్వామి సుపరిచితులే అన్నారు. ఆయన ఎన్నికైన సందర్భంగా దుశ్శాలవాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా డాక్టర్ రామస్వామి ఎంతోమందికి ప్రాణదానం చేయడం జరిగిందన్నారు. పేదలకు అండగా ఉంటూ సేవలు చేయడం విశేషమన్నారు. రామస్వామి ఐఎంఏ మరెన్నో పురస్కారాలను అందుకోవాలని ఆకాక్షించారు.

డాక్టర్ రవికాంత్‌ను సత్కరించిన ఆర్యవైశ్యలు

కావలి, నవంబర్ 27 ప్రభాతవార్త :కావలి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చీదెళ్ళ రవికాంత్ జన్మదినోత్సవంగా సందర్భంగా గురు వారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టి. రమేష్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈసందర్భంగా వారు డాక్టర్ రవికాంత్‌ను దుశ్శాలవాలతో ,పూల మాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆయనచేసిన సేవలు, పలు కార్యక్రమాలపై ప్రసంగించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నేతలు అమరా వేదగిరిసుబ్బరాయుడు, గుప్తా, పాదర్తి నాగరాజు, జి.మదుసూదన్‌రావు, మొగుళ్ళపల్లె రాజా, వేమా రమేష్‌బాబు, గంగిశెట్టి, నందకిశోర్, అనుమాల శెట్టి శివయ్య, అజయ్, ఓరుగంటి సురేష్‌బాబు, రవి, సత్య, గుర్రం సురేష్‌కుమార్, వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ కార్పొరేషన్ ఎండి అరుణ్ బాబును కలిసిన బిజెపి నేత విడతల రమేష్

నెల్లూరు కలెక్టరేట్, నవంబర్ 27, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఎండి అరుణ్ బాబు హౌసింగ్ ఆఫీసుకు వచ్చారు. హౌసింగ్ నిర్మాణాలపై ఉద్యమ బిజెపి నేత రమేష్ వినతిపత్రం సమర్పించారు. నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణ లలో తలెత్తిన సమస్యలు. అధికా రుల వ్యవహరించిన తీరు. అసంపూర్ణ గృహాలతో లబ్ధిదారుల అవస్థలు. కేవలం నెల్లూరు జిల్లాలో మాత్రమే గృహనిర్మాణ కార్యక్రమాన్ని ఆపేయడం వలన బెన్ఫిషర్స్ జరిగిన నష్టాలను. పెద్ద మేస్త్రులుగా పేర్కొనబడుతున్న కాంట్రాక్టర్ సమస్యలు పలు అంశాలపై 20 నిమిషాల పాటు వివరించి వినతి పత్రం అందించారు. నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణాల ప్రగతి తీసుకురావాలని ఎండికి బిజెపి ప్రతినిధిగా విజ్ఞప్తి చేశారు.

గచ్చిబౌలిలో ఘనంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి అన్న కూతురు వివాహం

నెల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త -వైద్యం : హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నుడా చైర్మన్ కోటం ెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్న కూతురు హరిణ్య రెడ్డి, స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్సీ కవిత కుటుంబ సభ్యులతో పాటు ఏపీ తెలంగాణకు సంబంధించిన రాజకీయ ప్రముఖులు వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పోకూరు కార్యదర్శి సస్పెన్షన్

వలేటివారిపాలెం నవంబరు 27, ప్రభాతవార్త : మండలంలోని పోకూరు సచివాలయ కార్యదర్శి చంద్రశేఖర్‌ను ఉన్నతాధికారులు విధుల నుంచి సస్పెండ్ చేశారు.దీంతో శాఖవరం పీఎస్‌కు ఇన్‌చార్జీ బాధ్యతలు అప్పగించనున్నారు.చంద్రశేఖర్ గ్రేడు-3 కార్యదర్శి.ఇటీవల కాలంలో లింగసముద్రం మండలం నుంచి ఇక్కడకు బదిలీ అయ్యారు.పెదపవనిలో పనిచేస్తున్న సందర్భంలో విధి నిర్వహణలో పలు అవకత వకలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి.ఈ నేపద్యంలో ఆయనను ఉన్నతాధికారులు విధుల నుంచి నిలుపు దల చేశారు.అయితే మండలంలోని పలు సచివాలయాల సిబ్బంది సైతం విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తు న్నారు.ఇందులో బాగంగా శాఖవరం,పోకూరు సచివాలయాల సిబ్బంది పనితీరును స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సైతం తప్పుపట్టారు.ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్‌కి సైతం వివరించారు.దీంతో ఉన్నతాధి కారులు స్థానిక ఎంపీడీవోని వివరణ కోరారు.ఇందులో బాగంగా ఆయన పలు సచివాలయాల పనితీరును గమనిస్తున్నారు.

సంక్షేమ పథకాల కోసం ఆధార్ కార్డు తప్పనిసరి:
మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ

నెల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త -వైద్యం : వైకుంఠాపురంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేసిన టిడిపి నేతలు ముఖ్య అతిథిగా పాల్గొన్న అనురాధ ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని సూచన నగరంలోని ఐదో డివిజన్లో ఏర్పాటుచేసిన ఆధార్ కార్డ్ సెంటర్ ను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ తెలిపారు.. రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు వైకుంటపురంలో ఆధార్ కార్డు నమోదు కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. పలువురు గిరిజనులకు ఆధార్ కార్డు లేకపోవడంతో ఆధార్ కార్డు సెంటర్ ఏర్పాటు చేశామని.. కొత్త ఆధార్ కార్డ్ చేర్పులు మార్పులు చేసుకోవచ్చని ఈ సందర్భంగా టిడిపి నేతలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ విచ్చేశారు.ఆధార్ కార్డు లేకుంటే సంక్షేమ పథకాలు అందవని అందుకే గిరిజనులకు ఆధార్ కార్డు నమోదు చేస్తున్నామన్నారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ బకాయిలు చెల్లించిన వారి కనక్షన్ కట్

కలువాయి నవంబర్ 27 ప్రభాతవార్త : కలువాయి టౌన్‌లో రేపు విద్యుత్ బకాయిలు చెల్లించని వారి కనక్షన్లు కట్ చేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ జై కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సిబ్బందితో సహా వచ్చి కట్ చేయనున్నట్లు వారు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు స్పందించి విద్యుత్ బకాయిలు చెల్లించాలని వారు కోరారు.

అందరికి అందుబాటులో ఆంధ్ర డైయిరీ

బుచ్చి నవంబర్ 27 ప్రభాతవార్త : బుచ్చి రెడ్డిపాళెంలో ని చెన్నూరురోడ్డులో గురువారం ఆంధ్రడైయిరీ సేల్స్ పాయింట్ ప్రారంభించారు. జెండాదిబ్బ గ్రామానికి చెందిన కంచర్ల నారాయణ నాయుడు, కంచర్ల నరేష్‌ెనాయుడు, కంచర్ల సురేష్‌నాయుడు ఈడైరీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నాణ్యమైన గేద ాపాలు,పెరుగు,పన్నీరు ప్రజలకు అందిం చాలన్న దృక్పదంతో మెట్టుమొదటగా బుచ్చిలో ప్రారంభి ంచినట్లు తెలిపారు. బుచ్చి ప్రజలు కూడా తమని ఆదరిస్తున్నారని అన్నారు. ప్రత్యేకించి తమ వద్ద పాలకోసం స్పెషల్ గా ఉంటుందని పేర్కున్నారు. ప్రారంభం సందర్భంగా ఒక పాల ప్యాకిట్ తీసుకున్న వారికి ఒక పెరుగు ప్యాకిట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బుచ్చి ప్రజలు తమని ఆదరించాలని వారు కోరారు.

ప్రసాద్ నాయుడు హత్య కేసులో ప్రమేయం ఉన్న ఎవరిని వదలం ఎమ్మెల్యే కాకర్ల

జలదంకి,నవంబరు 27 ప్రభాతవార్త : మండలం గట్టుపల్లి చింతలపాలెంలో గొట్టిపాటి ప్రసాద్ నాయుడు హత్యలో ప్రమేయం ఉన్న ఎవరిని వదిలే ప్రసక్తి లేదని ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు.. బుధవారం దారుణహ త్యకుగురైన చింతలపాలెంలోని సంఘటన స్థలా న్నికి వెళ్లిఎమ్మెల్యే పరిశీలిం చారు.సంఘటన గురి ంచి హత్తునికుటుంబ సభ్యులు బంధువులను అడిగి తెలుసుకుని ఎమ్మెల్యే చెలించిపోయారు.ఇందులో ప్రత్యక్షంగాగాని పరోక్షంగా గాని ఎవరున్నా శిక్షి ంచేందుకు అన్ని చర్యలుతీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.. అదే సందర్భంలో మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.. సంఘటన జరిగిన రోజు ముఖ్యమైన పనిమీద విజయవాడలో ఉన్నందున రాలేకపోయానని చెప్పారు.. దీనిపై జిల్లా ఎస్పీతో మాట్లాడడం జరిగిందని ఎక్కడ ఉదాసీనతకు తావు లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను శిక్షి స్తామని ఎస్పీ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే చెప్పారు.ఉదయగిరి నియోజకవర్గంలో కక్షలు కార్పన్యాలకు తావు ఉండకూడదని ఆయన అన్నారు.. ఏమైనా సమస్యలు ఉంటే చట్ట ప్రకారం ఇలాంటివి పునరావృతం కాకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం కావలి ఏరియా వైద్యశాలకు వెళ్లి పోస్టుమార్టం ప్రక్రియను పరిశీలించారు.

రెండు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ వితరణ

కొడవలూరు,నవంబర్ 27 ప్రభాతవార్త: కోవిడ్ సమయంలో ఎంతోమంది నిరుపేదలకు సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన విషయం మరువలేనిదని మోడం వెంకటేష్ సతీ మణి కళ్యాణం సునీత పేర్కొన్నారు.కళ్యాణం గోపాల కృషా ్ణరావు జ్ఞాపకార్థంతో నెల్లూరు నగరంలో ఉన్న జయభారతి హాస్పిటల్ కి రెండు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ సమ యంలో ఎంతోమంది ప్రజలు ఆరోగ్యం పట్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు కాబట్టి పరిసర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు చికిత్స కు అత్యవసరమైన పరికరం హాస్పిటలకు అందజేయాలని తద్వారా ప్రాణాలను కాపడవచ్చని ఆలోచనతో సహాయం చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం హాస్పిటల్ సిబ్బందికి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ లు అందజేశారు.

సంగీతం టీచర్ అనురాధ చొరవ

కోవూరు, నవంబరు 27 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గతంలో సంగీతం టీచర్‌గా పనిచేసిన కమతం అనురాధ ఈ పాఠశాలపై అభిమానంతో ఆర్థికంగా వెనుకబడి బాగా చదువుతున్న విద్యార్థులపై ఉన్న మమకారంతో 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10 వేలు చొప్పున రూ.1.10 లక్షలను గురువారం పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ సంగీతం టీచర్ అనురాధ వారి భర్త ప్రసాద్‌రావులు విద్యార్థులపై ఉన్న మమకారంతో అనురాధం తండ్రి దివంగత కమతం వీరాస్వామి జ్ఞాపకార్థం ఇటువంటి మంచి కార్యక్రమానికి పూనుకోవడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు కూడా దాతలు ఇచ్చిన ఈ ప్రోత్సా హకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో అనురాధ-ప్రసాద్ దంపతులను శాలువా పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఆగివున్న ప్యాసింజర్ ఆటోను ఢీకున్న కారు

బుచ్చి నవంబర్ 27 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ముంబాయి రహదారిపై ఆగివున్న ప్యాసింజర్ ఆటోను వెనుకవైపు నుండి వచ్చి కారు ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో వున్న మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయ పడిన మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా

వరికుంటపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త : ఉద యగిరి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలను తన సాయ శక్తుల అభివృద్ధి చేస్తానని శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు. గురువారం మండలంలోని నార్తు కొండాయపాలెం గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్ర మాల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సతీమణి కాకర్ల ప్రవీణ లు పాల్గొన్నారు. కొండాయపాలెం నుండి పామూరుపల్లి వరకు నూతనంగా 1 కోటి 80 లక్షలతో వేసిన తారు రోడ్డు శిలాఫలకంను ఆవిష్కరించారు. అలాగే కొండాయపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీకి 33 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు శిలాఫలకంను ఆవిష్కరించారు. అనంతరం టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఎలాంటి వివాదాలు జరగకుండా పోలీసు స్టేషన్లో సైతం కేసులు తగ్గించాలని పని చేస్తుంటే నిన్నటి రోజు జలదంకి మండలం గట్టుపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నేత గొట్టిపాటి ప్రసాద్ నాయుడును చంపడం దుర్మార్గమని, ఆ కుటుంబానికి ఆయన ప్రగాఢ సంతాపం తెలిపారు. గ్రామాల్లో గొడవలు వద్దని ప్రశాంతత ఉండాలని తన లక్ష్యమని వివాదాలు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని గ్రామ పంచాయతీలో తాను పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక్క వరికుంటపాడు మండలంలోనే సుమారు 87 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. మహిళలు, యువకులు ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారు నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితేనే నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల తెలుగు యువత అధ్యక్షుడు ముజే లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ తలపాగా, ఖడ్గముతో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షుడు గుర్రం గోపి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, నేతలు చంద్ర వెంకయ్య, పోకా మహేష్, నాదెండ్ల రాజేంద్ర, వెంకట సుబ్బయ్య, తెల్లగొర్ల వెంకటయ్య, మానం కొండలరావు, వీరారెడ్డి, జాజం హజరత్, కొనిగిపోగు వెంగయ్య, ఆరికొండ వెంకటరత్నం, జనసేన అధ్యక్షుడు రసూల్, పఠాన్, బీజేపీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోళ్ళ దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

వింజమూరు, నవంబర్ 27, ప్రభాతవార్త : కర్నూలు అగ్ని ప్రమాద బస్సు దుర్ఘటనలో దురదృష్టకరంగా ప్రాణాలు కోల్పోయిన వింజమూరు మండలం గొల్లవారిపాలెం గ్రామానికి చెందిన గోళ్ళ రమేష్, గోళ్ళ అనూష, వారి ఇద్దరు పిల్లల దశదిన కర్మకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, వారికి హృదయపూర్వక నివాళులర్పించారు. ఈ బాధాకర సందర్భంలో ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ అమాయక ప్రాణాలను కోల్పోయిన ఈ విషాధం ఎంతో కలచివేసిందని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా పరామర్శించిన ఎమ్మెల్యే ఈ ఆకస్మాత్తు జరిగిన విషాధాన్ని తట్టుకుని నిలబడేందుకు ధైర్యం, ఓర్పు నింపాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యుల హృదయాలకు మనశాంతి, ధైర్యం, ఆత్మస్థైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. అలాగే బాధిత కుటుంబానికి అండగా ఉంటామని , అవసరమైన సహాయం, మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, బంధుమిత్రులు, స్నేహితులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ కోదండరామస్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం

కందుకూరు నవంబరు 27, ప్రభాతవార్త : లింగ సముద్రం మండలం శింగరపాలెం గ్రామంలో గురు వారం శ్రీ కోదండరామస్వామి ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజ కవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అయన వెంట లింగసముద్రం ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య,మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్లు రెడ్డి, రావలకొల్లు బ్రహ్మానందం,గణేశం గంగిరెడ్డి, యర మాల నాగభూషణం, తలపనేని గోపి, కాపులూరి మధుసూదన్, కాలేషా, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కండలేరులో 57.880 టీయంసీల నీటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),నవంబరు27ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయం నాటికి 57.880 టీయంసీల నీటి మట్టం నమోదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 1900 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం హెడ్ రెగ్యులేటర్ ద్వారా 940 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 100 క్యూసెక్కులు,లోలేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు,ల చోప్పున మొత్తం 1080 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

బాబా ఆలయంలో విశేష పూజలు

విడవలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త:మండల కేంద్రంలోని వెలసి యున్న సాయి బాబాకు గురువారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం అభిషేకం, అర్చనలు అర్చకులుచే అత్యంత వైభవంగా చేశారు. భజన భక్త మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించి పల్లకి సేవ.భక్తులకు అన్న ప్రసాదం అంద జేశారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమాలకు ఉభ యకర్త లుగా బెజవాడ శ్రీనివాసులురెడ్డి, సుమన దంపతులు వ్యవహరించారు.

ఆత్మకూరు టిట్కో భవనాల్లో కార్డన్ సెర్చ్

ఆత్మకూరు,నవంబరు27ప్రభాతవార్త: ఆత్మకూరు పట్ట ణంలోని టిట్కో భవనాల వద్ద గురువారం తెల్లవా రుజామునుండి ఆత్మకూరు పోలీసులు ఆప్రాంతాన్ని చుట్టుముట్టి కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆత్మకూరు డియస్పీ కె.వేణుగోపాల్ ఆధ్వర్య ంలో ఇవిజన్‌లోని సిఐలు, ఎస్ఐలు వారి సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా టిట్కో కాలనీవాసుల ఆధార్‌కార్డులను పరిశీలించి అనుమతులు లేని 19స్కూటర్లను , మూడు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డియస్పీ మాట్లాడుతూ తమ జిల్లా ఎస్పీ అజిత్ ఆదేశాలతో ఆత్మకూరు సిఐ గంగాధర్‌తోపాటు డివిజన్ పరిధిలోని 8మంది ఎస్ఐలు, 50మంది కానిస్టేబుల్స్‌తో ఈ తనిఖీ నిర్వహించామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, మత్తుపదార్థాల రవాణాను అరికట్టడం, మహిళల పట్ల జాగ్రత్తలు, పలు నేరాలు, ఇతర వ్యవహారాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేర కార్యక్రమాలు నిర్వహించకుండా, జరగకుండా ముందస్తుగా సూచనలు చేయడం కోసమే ఈ తనిఖీ నిర్వహించామన్నారు. ఇటువంటి భవన సముదాయాల్లో పరిచయంలేని వ్యక్తులు, నేరప్రవర్తన కలిగిన వారు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరిని పరిశీలిస్తూ ఎటువంటి అనుమానం ఉన్నా వెంటనే సంబం ధిత వ్యక్తుల వివరాలను పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీసులు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇంట్లో ఉంటున్నవారి ఆధార్‌కార్డులను పరిశీలించి వివరాలను నమోదు చేశారు. కాలనీ వాసులకు పలుసూచనలు, జాగ్రత్తలు సూచించారు. ఈకార్యక్రమంలో పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాంకేతిక విద్యపట్ల అవగాహన

కందుకూరు నవంబరు 27, ప్రభాతవార్త : జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్యపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 10 మరియు 9వ తరగతి విద్యార్థులు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శి ంచారు.వృత్తి విద్య ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి మరియు ప్రసాద్‌ల ఆధ్వర్యంలో వీరికి సాంకేతిక విద్యపట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ షేక్ రియాజుద్దిన్ మాట్లాడుతూ సాంకేతిక విద్య సమాజానికి ఉపాధి అవకాశాలు పెంచుతుందన్నారు, ఆర్థికాభివృద్ధి సాధిస్తుందని వివరించారు,అదేవిధంగా అనేక సమస్యలకు పరిష్కారం సులభంగా లభ్యమ వుతుందన్నారు.విద్యతో పాటు వృత్తి విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు తెలిపారు. నేడు అన్ని రంగా లలో సాంకేతిక విజ్ఞానం ఉండాలి అని అన్నారు. వృత్తి విద్య ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియ జేశారు. ఇందులో ఇంచార్జి హెడ్ మాస్టర్ గారు అయినా స్.మాధవ రెడ్డి గారు మరియు స్టాఫ్ సెక్యూరిటీ చిత్తరీ వెంకటేశ్వలు మరియు రాంబాబు మరియు సుధాకర్ తదితర ఉపాధ్యులు పాల్గొన్నారు .

ఉదయగిరి ఎంఎల్ఎస్ పాయింట్లులో తనిఖీలు

ఉదయగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త : మండల కేంద్ర మైన ఉదయగిరి ఎంఎల్ఎస్ గోదాములో పౌర సరఫరాల శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం అధికారుల బృందం తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ శాఖ జిల్లా మేనేజర్ అర్జున్‌రావుతో కలిసి నిత్యవసర వస్తువుల నిల్వలో రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బియ్యం పక్క దారి పట్టాయని జిల్లా అధికారులు నివేదిక ఇవ్వడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారు గోదాములో తనిఖీ లు చేపట్టారు. అనంతరం సెప్టెంబర్ అక్టోబర్ నవంబర్ మాసాలకు సంబంధించిన స్టాక్ రికార్డులను పరిశీలి ంచేందుకు చర్యలు చేపట్టింది. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాల రికార్డులు పరిశీలించేందుకు సాయ ంత్రం 6గంటలకు లైట్ వేసుకొని పరిశీలి ంచారు. అనంతరం రికార్డులను హెడ్ ఆఫీస్‌కి విజయవాడకు తరలించారు. గోదాంలో సుమారు 4 వేల బియ్యం బస్తాలు స్వాహా అయినట్లు తనిఖీ అధికారులు ప్రాధమిక అంచనాకు వచ్చారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న కొటోసోర్సింగ్ ఉద్యోగులను నుంచి లిఖితప